పత్రికాప్రకటన కాకినాడ ఏప్రిల్ 16, 2018.

జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్ధేశించిన మెగా పరిశ్రమలు సత్వర ఏర్పాటుకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టరు కార్తికేయ మిశ్రా సూచించారు. సోమవారంనాడు జిల్లా కలెక్టరేటు కార్యాలయంలో జరిగిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహకమిటీ సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ ఈ సంవత్సరం 4 మెగా పరిశ్రమలకు 886 కోట్ల వ్యయంతో 4840 మందికి ఉపాధి కల్పించడానికి లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, ఈ పరిశ్రమలను వచ్చే జూన్ నాటికి పరిశ్రమలు ఏర్పాటుకు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సాహాన్ని పరిశ్రమల శాఖ ద్వారా అందజేయాలని కలెక్టరు సూచించారు. జిల్లాలో పెద్దాపురంలో ఏర్పాటు కానున్న వీకే స్మెల్టర్స్ ప్రై.. లిమిటెడ్ ఏర్పాటు చేయనున్న లోకార్బన్ ఫెర్రో క్రోమ్ పరిశ్రమలో బ్యాంకులు, బ్యాంకర్లకు, యాజమాన్యానికి మద్య వచ్చిన వివాదాన్ని ఇరు వర్గాలతో చర్చించి పరిష్కరించాలని ఎల్‌డిఎమ్‌ని కలెక్టరు ఆదేశించారు. జిల్లాలో విద్యుత్ శాఖకు 25000 పరిశ్రమలకు విద్యుత్ వాణిజ్య కనెక్షన్‌లపై సర్వే నిర్వహించాలని కలెక్టరు సూచించారు. ఇప్పటి వరకు 8233 కనక్షన్ ల సర్వే పూర్తి చేయడం జరిగిందని పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టరు ఎ.వి.పటేల్ కలెక్టరుకు వివరించారు. జిల్లాలో సింగిల్ డెస్క్ విధానం ద్వారా పరిశ్రమల అనుమతులు జారీలో భాగంగా 553 ధరఖాస్తులు రాగా వీటిలో 531 ధరఖాస్తులకు వివిధ శాఖల ద్వారా అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అనుమతించిన భారీ మరియు మెగా పరిశ్రమలు జూన్ నెల నాటికి గ్రౌండింగ్ చేసి ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమలశాఖ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టరు ఎ.వి.పటేల్, ఉపసంచాలకులు డేవిడ్ సుందర్‌కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజరు బివిసుబ్రహ్మణ్యం, టౌన్ ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ డిఎన్ఎస్ సాయిబాబు, జిల్లా ఫైర్ ఆఫీసర్ సి.హెచ్.రత్నబాబు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ రామారావు నాయుడు, ఫ్యాక్టరీల శాఖ ఇన్ స్పెక్టర్ పి.సురేష్, ట్రాన్స్ కో డిఇ ఉదయ్ భాస్కర్, కమర్షియల్ టేక్స్ అసిస్టెంట్ కమీషనర్ ఆర్.శ్రీనివాసరావు, ఎస్.సి కార్పొరేషన్ ఇడి కె.డేవిడ్ రాజు, బిసి కార్పొరేషన్ ఇడి ఎమ్.జ్యోతి, బ్యాంకర్లు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)